AP 4PG 21 - 4- 2026 TUESDAYqxp_Layout 1 20-04-2026 10:04 PM Page 2



## టిప్పర్ ఢీకొని యువకుడు మృతి



యాడికి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

యాడికి మండలం బోయరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని అదానీ సిమెంట్ ఫ్యాక్టరీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో అదాని ఫ్యాక్టరీలో సూపర్వైజర్ గా పనిచేస్తున్న పవన్ కుమార్ రెడ్డి మృతి చెందాడు. కడప జిల్లా వీరనాయనపల్లి గ్రామానికి చెందిన పవన్ కుమార్ రెడ్డి సోమవారం తెల్లవారుజామున మైన్స్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తుండగా వేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యాడికి పోలీసులు తెలిపారు.

## అదుపు తప్పుతున్న కబ్జాలు పేదల ఆస్తులకు రక్షణ లేకపోవడంపై ఆవేదన




ఆదోని, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో భూకబ్జాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, పేద ప్రజలు తమ ఆస్తులను కాపాడుకునే పరిస్థితి లేకుండా పోతోందని బెస్త గంగపుత్ర సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.

బెస్త రామచంద్ర అనే వ్యక్తి 2014లో నాన్-లేఅవుట్‌లో 3.50 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశాడు. అయితే ఆ స్థలాన్ని విక్రయించిన వ్యక్తి, అదే భూమిని లేఅవుట్‌గా మార్చి ఇతరులకు కూడా విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై బాధితుడికి న్యాయం చేయాలని కోరుతూ బెస్త గంగపుత్ర సంఘం తరఫున సబ్-కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పగడాల కోదండ, ప్రకాశ్ మాట్లాడుతూ, తమకు న్యాయం జరగకపోతే ఆ స్థలం విక్రయించిన వ్యక్తి ఇంటి ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గోవిందు, లక్ష్మణ్, సంఘ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి: బీజేపీ నేత



ఆదోని, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో మంచినీటి సరఫరాలో జరుగుతున్న నిర్లక్ష్యంపై బీజేపీ నాయకుడు వెల్లాల మధుసూధన శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కెనాల్ నుండి పంపింగ్ చేస్తున్న నీటిని సరైన శుద్ధి లేకుండా ప్రజలకు సరఫరా చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మున్సిపల్ కమిషనర్ నయీంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాధినేత చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు తాగునీరు, సాగునీరు మరియు సంక్షేమ పాలన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారథి పట్టణ అభివృద్ధి, తాగునీరు, శానిటేషన్, వీధిదీపాల నిర్వహణపై నిరంతరం దృష్టి సారిస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్నారని చెప్పారు.

అయితే కొంతమంది ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపాల వల్లనే ఇటువంటి నిర్లక్ష్యాలు జరుగుతున్నాయని మధుసూధన శర్మ మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే ఈ పరిస్థితిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సబ్ కలెక్టర్‌ను కోరారు

## మంజూరైన రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలి



ఆదోని, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

మండలంలో మంజూరైన రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని, అలాగే పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో తహసీల్దార్‌కు సిపిఎం నాయకులు వె-ంమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కే. మల్లయ్య, మండల కార్యదర్శి బి. ఈరన్న మాట్లాడుతూ బాపురం నుంచి వీరులదిన్నె వరకు, కౌతాళం నుంచి బదినేహాల్ వరకు, బదినేహాల్ నుంచి జీ. హోసల్లి వరకు రోడ్లు మంజూరైనట్లు డిసెంబరులో ప్రకటించినప్పటికీ ఆరు నెలలు గడిచినా పనులు ప్రారంభం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఆర్ శ్రీనివాసులు రెడ్డిని కలవడానికి ప్రజలు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అందుబాటులో లేకపోవడం, ఫోన్ చేసినా స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. కాంట్రాక్టర్లు, సర్పంచులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలకు అందుబాటులో ఉండి మంజూరైన రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తోవి వీరేష్, బడేసా, రంజాన్, వలి, రామలింగ, సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## యాడికిలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



యాడికి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు సోమవారం టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాడికిలోని శ్రీ శివలక్ష్మీ చెన్నకేశవ-స్వామి దేవస్థానం, యాడికి పెద్దమ్మతల్లి దేవాలయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్టు పూర్తి అనే లక్ష్యాలను నిర్దేశించుకున్నారని రాష్ట్రాన్ని పెట్టుబడులకు చిరునామాగా తీర్చిదిద్దడం ద్వారా యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తున్నారని, చంద్రబాబు గారి పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమనాయుడు, మాదాల అనిల్, టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆది, పరిమి చరణ్, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, వెలిగండ్ల ఆదినారాయణ, మేస్త్రి చంద్రతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాలతో సేవా కార్యక్రమాలు




యాడికి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యాడికిలో సోమవారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాలతో ప్రజా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమై ఉన్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి ఆరోగ్య రక్షణ కోసం ప్రతిరోజూ చల్లని త్రాగునీరు పంపిణీ, అలాగే వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేకంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. గత ఏడాది కూడా జేసీ అభిమాని విశ్వనాథ్ తన సొంత ఖర్చులతో ఇదే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయం నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## తెదేపా పార్టీ కార్యాలయం నందు ఘనంగా సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



ఆత్మకూరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకకు ఆత్మకూరు మండలంలోని మండల క్లస్టర్ లు, యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్ లు, స్టోర్ డీలర్ లు మండల నాయకులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు మహిళా కమిటీ సభ్యులు తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరై పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, మాజీ కన్వీనర్ అనుమప్ప చౌదరి, వాల్మీకి సాధికారత కందల ఓబలపతి, తెలుగు అధ్యక్షుడు అంకే ఆనందు, ఆత్మకూరు మండలం గ్రామ కమిటీ అధ్యక్షుడు నాయి బ్రాహ్మల రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనందు, హిందూపురం పార్లమెంటు ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి వడ్డే సరళ, మాజీ ఎంపీపీ మారెక్క, మాజీ సర్పంచ్ పద్మావతి, కురుబ మూడిండ్ల ఆది, రామదాసు, గుజ్జల రవి, గాలి నరసింహులు, సీనియర్ నాయకుడు పోతన్న, ఆదెమ్మ, శ్రీరాములు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల కు అందాల్సిన నటువంటి సంక్షేమ పథకాలు అన్నీ కూడా కార్మికులకు అందించాలి



శింగనమల, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సింగనమల మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం మాట్లాడుతూ రాష్ట్ర పిలుపుమేరకు భవన నిర్మాణ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కడుపబడుతూ కార్మికుల కు అందాల్సిన నటువంటి సంక్షేమ పథకాలు అన్నీ కూడా కార్మికులకు అందించాలి అదేవిధంగా మునుపటి పాతతరమైనటువంటి కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి 29 చట్టాలు నే కొనసాగించాలి ఇప్పుడు ఉన్నటువంటి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల ఉక్కు పాదం మోపుతూ పెత్తందారులకు ఆదాని అంబానీకి నరేంద్ర మోడీ కార్మికుల కష్టాలన్నీటిని కూడా దోచుపెట్టడం జరుగుతుంది మల్ల చూస్తున్నాం ఇదేవిధంగా కొనసాగితే కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ అన్ని జిల్లాల్లోనూ అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి హెచ్చరిస్తున్నాం

ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ సభ్యులు తరిమెల రామాంజనేయులు, పట్టణ పేదల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పకృద్దీన్ మరియు సింగనమల కమిటీ సభ్యులు లక్ష్మి రంగయ్య సూర్యనారాయణ నాగముని నాగభూషణ శ్రీనివాసులు సన్ జఫ్ఫా వజ్రగిరి సూరి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి



ఆదోని, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు డిమాండ్ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం ఆదోని పట్టణంలోని హోటల్ బీమాస్ రిసెప్షన్ హాల్‌లో ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన కులాలు దాదాపు 139 వరకు ఉన్నాయని, రాష్ట్ర జనాభాలో 50 నుండి 60 శాతం వరకు బీసీలు ఉన్నప్పటికీ ప్రాతినిధ్యం విషయంలో అన్యాయం జరుగుతోందన్నారు.

స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన పదవుల్లో కేవలం కొద్ది కులాలకు చెందిన వారే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, జడ్పీటీసీ చైర్మన్, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పదవులు చేపడుతున్నారని పేర్కొన్నారు.

రాజ్యాంగం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే మౌలిక సూత్రాన్ని దృష్టిలో ఉంచుకొని, విద్యా ఉద్యోగాలలో అమలు చేస్తున్నట్లే స్థానిక సంస్థలలో కూడా బీసీ కులాల వర్గీకరణ చేపట్టి అన్ని కులాలకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.

అలాగే రాష్ట్రంలో బీసీల జనాభా శాతాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం ఖర్చు చేసే వ్యయంలో 20 శాతం నిధులను నేరుగా స్థానిక సంస్థలకు కేటాయించి వాటి వినియోగంపై అధికారాలు, బాధ్యతలు అప్పగించాలని కోరారు

## రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కి స్వాగతం, పలకనున్న ఆచారి సూర్యనారాయణ



ఆత్మకూరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా. విశ్వబ్రాహ్మణ సంఘీ-యుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ. మరియు అభివృద్ధి. కార్పొరేషన్ చైర్ పర్సన్. మరియు డైరెక్టర్లకు జిల్లా కేంద్రంలోని శ్రీ విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపం,శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, పాతురు,రాణి నగర్ అనంతపురం నందు 21-4-2026 సోమవారం రోజున ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి విచ్చేయుచున్న ముఖ్య అతిథులకు,విశ్వబ్రాహ్మణ సంఘీయులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు,రాప్తాడు నియోజకవర్గం

టిడిపి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆచారి సూర్యనారాయణ ఘన

స్వాగతం పలకనున్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘీయులంతా విచ్చేసి అభినందన సభను విజయవంతం చేయవలసిందిగా మనవి

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు...



పుట్టపర్తి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

రోడ్డు ప్రమాదాల నివారణకు సోమవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ,తమ సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారు.

మద్యం తాగి వాహనం నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు అన్ని సబ్ డివిజన్లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.

మద్యం తాగి వాహనాలు నడిపే డ్రైవర్ల వల్ల సంభవించే ప్రమాదాలను నిరోధించేందుకు ఈ తనిఖీలు విస్తృతంగా చేపట్టడం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు.

అనుమానాస్పద వాహనాలను ఆపి బ్రీత్ అనలైజర్‌తో చెక్ చేశా-రు.

డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ప్రయాణికుల భద్రత కోసం ట్రాఫిక్ నియంత్రణను కూడా కట్టుదిట్టం చేశారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు రోజూ క్రమం తప్పకుండా చేపడుతున్నారు.

## చోళసముద్రంలో ఘనంగా ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు



కూడేరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం నందు సోమవారం రోజున మాజీ సర్పంచ్ వడ్డే రమాదేవి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76 వ పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురళి, మాజీ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజు తదితర స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు

## కూడేరులో రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు




కూడేరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను సోమవారం రోజున కూడేరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి కలగళ్ల రోడ్డు ఎదురుగా ఉన్నటువంటి పార్టీ జెండా కట్ట వద్ద జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



